

# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

సోమవారం 24 సెప్టెంబర్ 2024

6 పేజీలు




## దుర్గగుడిలో రోజుకో అర్చకుడి

# నిర్వాకం



**విజయవాడ, సెప్టెంబర్ 23, మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో అతిపెద్ద దేవాలమైన రెండో స్థానంలో ఉన్న దుర్గగుడిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మరో సంఘటన. దుర్గగుడిలో శనివారం రోజు దేవాలయానికి గుడిలో పనిచేసే ఒక అర్చకుడు తన స్నేహితులతొ బయట మద్యం సేవించి మిత్రులతో కలిసి దేవాలయానికి రావటం జరిగిందని సమాచారం. అయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద దేవాలయం అయినటువంటి బెజవాడ దుర్గమ్మ ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం చరిత్ర మహిమలు ఉన్నాయని కథలుగా ప్రజలు ఎంతో విశ్వాసంగా చెప్పుకుంటారు. ఏ దేవాలయంలో అయినా దేవుని తర్వాత అంతే పవిత్రంగా ఆలయ అర్చకులని గౌరవిస్తారు. అలానే సనాతన ధర్మంలో అర్చకులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వస్తున్న ఈ సమాజంలో ఎంతో పవిత్రంగా ఉండి ఆలయ ధర్మాన్ని ఆచరించవలసిన అర్చకుడే ఆలయ ధర్మాన్ని, అగమ శాస్త్రాలను పక్కకు నెట్టి ఈ విధంగా మద్యం సేవించి వచ్చిన ఈ అర్చకుడు పై భక్తులు ఎంతో (మిగతా 2లో..



### మద్యం సేవించి గుడిలోకి వెళ్లిన అర్చకుడు

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

## దుర్గగుడిలో బదిలీలలో

# అవకతవకలు

### సాధారణ బదిలీలలోనూ మతలబులు..



**విజయవాడ, సెప్టెంబర్ 23, మనం న్యూస్ :** ఐదేళ్ల పాటు ఒకే చోట పని చేసిన ఉద్యోగులను కచ్చితంగా బదిలీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ దుర్గ గుడి లో అవినీతి ఆరోపణలు ఉన్న సిబ్బంది పై ఉన్నతాధికారుల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. గత పదేళ్లుగా ఒకే దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ని ఇప్పటికి కూడా పంపకపోవడం పట్ల విమర్శలు వెలివెత్తుతున్నాయి. గతంలో ఇంద్రకీలాద్రి పైన చీరల అమ్మకాలలో రు.74 లక్షలు కుంభకోణంలో నేరుగా దొరికిన జూనియర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం అని స్టేట్ ఆడిట్ తెలపగా ఆ ఘటనని పరిగణలోకి తీసుకొని 2020-2021 లో వరుసగా రెండుసార్లు సదరు జూనియర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం ను సస్పెండ్ చేశారు. అప్పట్లో సస్పెన్షన్ కు గురై కోర్టు ఆదేశాలతో మళ్ళీ అక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. ఈ ఐదు ఏళ్లలో పేరుకి మూడు కమిటీలు వేశారు. అయినా ఒక రూపాయి కూడా రికవరీ చేయలేదు. దీన్నిబట్టి అతను వెనక ఎంత బలం ఉందన్నది అర్థమవుతుంది. గతంలో మాజీ ఈవో దగ్గర సిసిగా చేసిన పరిచయాన్ని బలపరుచుకొని మరియు గత ప్రభుత్వంలో రాజకీయ నాయకుల అండదండలతో దుర్గగుడి లోనే తిష్ట. నిన్న జరిగిన సాధారణ బదిలీల్లోనూ సుబ్రమణ్యంకు మినహాయింపు. బదిలీల్లో సుబ్రమణ్యం కు మినహాయింపు పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల తీరు పైనా ఉద్యోగుల్లో అనుమానం వ్యక్తం అవుతోంది. సుబ్రహ్మణ్యం ఎండోమెంట్ ఆఫీసులో ఇవ్వవలసిన ఉన్నత అధికారులు అందరికీ ముడుపులు అందించడం జరిగిందని కనుక నాకు ఎటువంటి బదలి ఉండదు అని గర్వంగా తోటి సిబ్బందితో అన్నట్టుగా సమాచారం.

# జగన్‌ను కలిసిన వాసిరెడ్డి పద్మ




- జగ్గయ్యపేట వైఎస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జి కోసం మహిళా కమిషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ప్రయత్నాలు
- జగన్మోహన్ రెడ్డిని కలిశారంటూ జరుగుతున్న ప్రచారం వాస్తవం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పదవి తనకి ఇవ్వలంటూ మహిళా కమిషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసినట్లుగా తెలుస్తోంది. జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాజీ ప్రభుత్వ విప్ మాజీ శాసన సభ్యులు సామినేని ఉదయభాను రాజీనామా చేయడంతో జగ్గయ్యపేట ఇన్చార్జి పదవి (మిగతా 2లో..

## అధికారులకు

# ఆదేశాలు..



వివరాలు 6లో

## నెలరోజుల్లో నిడదవోలులో..

# మినీ స్టేడియం ప్రారంభం

- చదువు, క్రీడల్లో ఆకాశమే హద్దుగా విద్యార్థులు రాణించాలి
- మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- అంతర్జాతీయస్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తాం
- ప్రతిభ గలిగిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధం
- క్రీడల్లో మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం
- ప్రతి ఒక్కరూ బాల్యం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచన
- నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** మారుమూల ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని క్రీడాకారులనుద్దేశించి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం ఉదయం నిడదవోలు పట్టణంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుతూనే క్రీడల్లో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు 1954లో ప్రారంభించిన క్రీడాకారుల సెలక్షన్స్ కార్యక్రమం నేటికీ కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, ఆకాశమే హద్దుగా క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. దేశ స్థాయిలోనే కాదు అంతర్జాతీయ (మిగతా 2లో..

## నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)



స్థాయిలో ఎదిగే శక్తిసామర్థ్యాలు ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాయని, ప్రతిభకు మరింత పదునుపెట్టాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన క్రీడాకారుల సమాచారాన్ని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీడీల ద్వారా తెలియజేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రధానంగా పాల్గొనడం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా భవిష్యత్ లో ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఉపకరిస్తుందని విద్యార్థులకు సూచించారు. నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురునాథ్, విద్యా కమిటీ ఛైర్మన్ సూరభ్, మండల పీడీలు, ఉపాధ్యాయులు, పట్టణ జనసేన అధ్యక్షులు రంగా రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గగుడిలో రోజుకో అర్చకుడి నిర్వాకం

(మొదటిపేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అని తెలుస్తున్నది. వివరాల్లోకి వెళితే ఈ మద్యం సేవించి వచ్చిన అర్చకుడు ఎం.సతీష్ గత కొంతకాలంగా కుటుంబ సమస్యల వలన కుంగిపోయి మద్యం కి అలవాటు పడ్డాడు అని తెలుస్తుంది. గత సంవత్సరంనర కాలంగా దేవాలయంలో తన విధులకు సకాలంలో హాజరు కావడం లేదు అయినప్పటికీ వైదిక కమిటీలో ముఖ్యుడు ప్రముఖుడు అయిన కోటా ప్రసాద్ తన బంధువు అగుట చేత ప్రతినెల అతని జీతము తీసుకుంటున్నట్టు కొండమీద తోటి అర్చకులు గుసగుసలు. అర్చకుడు మద్యం సేవించి గుడికి వచ్చారని సమాచారం ఆలయ ఈవో కి తెలిసిన వెంటనే దేవాలయంలో విధులు చేయుచున్న ఇద్దరు సిబ్బందిని పిలిచి విచారించగా సదరు ఎం. సతీష్ మద్యం సేవించి వచ్చినట్టు నిర్ధారణ చేసుకొని సిబ్బంది చేత లిఖితపూర్వకంగా వివరణ తీసుకున్నట్టు సమాచారం. ఆ సంగతి ఆలయ అర్చకుల చెవిన పడగ ఇలాంటి అర్చకుడి వల్ల అర్చక సిబ్బందికే మచ్చ తెచ్చినట్టు అర్చకులు వాపోతున్నారని వినికిడి. నిర్ధారించుకున్న ఈవో రామారావు సతీష్ ని విధుల నుండి తొలగించుటకు ఆదేశాలు సిద్ధం చేశారు. కానీ ఎందుకని ఈ అర్చకుడు పైన ఇంకా ఎందుకు చర్యలు తీసుకోలేదు అని వైదిక కమిటీ కోటా ప్రసాద్ ప్రోత్బలం వల్లే చర్యలు ఇంకా తీసుకోలేదేమో అని ఆలయ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా ఈవో రామారావు వెంటనే ఎం. సతీష్ పై చర్యలు తీసుకోవాలని భక్తులు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోరుతున్నారు.

## జగన్‌ను కలిసిన వాసిరెడ్డి పద్మ

(మొదటిపేజీ తరువాయి)

పలువురు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మహిళా కమిషన్‌గా చేసిన వా సిరెడ్డి పద్మ జగ్గయ్యపేట వాసి కావటం ఈ ప్రాంతంలో పరిచయాలు మెండుగా ఉండటంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోసం పోటీపడే వారిలో ఆమె ఉన్నారంటూ గత కొద్ది కాలంగా ప్రచారం జరుగుతుంది. కాగా సోమవారం ఇన్చార్జి పదవి తనకి కేటా యించాలంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిని వాసిరెడ్డి పద్మ కలిసి కోరారంటూ పలు మీడియా గ్రూపులోకథనాలు వినిపిస్తున్నాయి. జగ్గ య్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పదవి కోసం తీవ్రంగా యత్నిస్తున్న మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ లతోపాటు వాసిరెడ్డి పద్మ కూడా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం విశేషం.

## యువ నేత శ్రీరాం చిన్నబాబుతో కలసి మురుగునీరు ప్రాంతాన్ని పరిశీలించిన చైర్మన్ రాఘవేంద్ర

- అర్బన్ హెల్త్ సెంటర్ ముందు ఉన్న మురుగునీరు తొలగించాలని ఆదేశాలు



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలోని తొర్రగొంటపాలెం అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ దగ్గర అకాల వర్షాల వలన గుంట గా ఉన్న ప్రాంతం మొత్తం మురుగునీరు నిండిపోయి అది ఎటు వెళ్లక రోడ్డు కూడా కోతకు గురైందని అక్కడ ప్రజల ద్వారా తెలియడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఆ ప్రాంత వాసులు తెలుగుదేశం యువనేత నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ ధనుంజయ (చిన్న బాబు) దృష్టికి తీసుకు వెళ్ళటంతో ఆయన కూడా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.ఆ ప్రాంతాన్ని పరిశీలించి నిల్వ ఉన్న నీరుతో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో తీవ్ర సమస్యలు ఎదురవటానికి గమనించారు. తక్షణం మున్సిపల్ అధికారులకు నీరును తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైనేని రాధ,కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, నకిరీకంటి వెంకట్, సంగెపు బుజ్జి, మున్సిపల్ %ఈజూ% శివ కోటేశ్వర రావు,శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ ఈవోగా నల్లం చక్రధరావు



**ఆత్రేయపురం, సెప్టెంబర్ 23, మనం ప్రతినిధి :** కోనసీమ తిరుమల, ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి సాధారణ బదిలీలలో భాగంగా నూతన కార్యనిర్వహణ అధికారిగా, ఉప కమిషనర్‌గా నల్లం చక్రధరావు బాధ్యతలు చేపట్టారు. ఈయన కృష్ణాజిల్లా మోపిదేవి సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారని, ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న భూపతిరాజు కిషోర్ కుమార్ వర్మ పెనుగంచిప్రోలు శ్రీలక్ష్మి తిరుపతమ్మ దేవస్థానం ఈవోగా బదిలీపై వెళ్లారని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆలయాల పవిత్రత కాపాడటమే మా ప్రభుత్వ లక్ష్యం

- వాడపల్లి వెంకన్న లడ్డూ ప్రసాదం సంప్రోక్షణ చేసాం –ఎమ్మెల్యే సత్యానందరావు






**ఆత్రేయపురం, సెప్టెంబర్ 23, మనం ప్రతినిధి :** భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయాల పవిత్రతను కాపాడటమే తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.

కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా పేరుగాంచిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈరోజు పండితుల ఆధ్వర్యంలో జరిగిన సంప్రోక్షణ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కలియుగ దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో, లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు నూనెను వాడటం బాధాకరం అని, కోట్ల మంది భక్తుల మనోభావాలు కాపాడటం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 1940 కాలం నాటి నుంచి తిరుమలలో లడ్డూ ప్రసాదం ఇవ్వడం జరిగిందని, ఆనాటి నుండి ఏనాడు అపవిత్రం జరగలేదని తెలిపారు.

గత వైసీపీ ప్రభుత్వం పాలకుల సమయం లోనే ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాల పవిత్రత కాపాడటానికి, భక్తుల మనోభావాలు కాపాడటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, యల్లమెల్లి జగన్మోహన్, పల్లికొండ సుధీర్, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగానమ్మ జాతర








**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో ఆదివారం గంగానమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులంతా కలసి గ్రామానికి అంతా మంచి జరగాలని ఈ వారాల పండుగ (గంగానమ్మ జాతర)ను తరతరాల నుండి నిర్వహిస్తుంటారు. గ్రామంలో గాంగానమ్మ గుడి లేదు. గ్రామస్తులు గుడి కట్టాలనే నిర్ణయానికి వచ్చారు. శంకుస్థాపన చేసి ఫౌండేషన్ పనులు మాత్రం చేశారు. నిజం చెప్పాలంటే గుడి కట్టాలంటే కొంత డబ్బు కూడా లేదు. మీరు ప్రారంభించిన గుడి నేను కడతానంటూ ముందుకొచ్చాడు గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ గొర్రెల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆచ్చర్యపోయారు. గ్రామపెద్దలు రామాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసి ఆలోచించి చివరికి సరే అన్నారు. ఇది దైవసంకల్పంగా భావించిన శ్రీనివాసరావు చక చక పనులు ప్రారంభించాడు. గ్రామ పెద్దల్ని తీసుకువెళ్ళి గుడి నిర్మాణం జరుగుతున్న పనులు చూపించాడు. గ్రామ పెద్దలు అశ్చర్యపోయే విధంగా గుడి నిర్మాణం పూర్తిచేసి తాత గొర్రెల పాపారావు తండ్రి బంగారు నాయుడు స్మృతికి చిహ్నంగా శ్రీనివాసరావు, శ్రీనాగమణి ఆదివారం గంగానమ్మ సంబరాలు ఒక ప్రక్క జరుగుతుండగా దైవానుగ్రహంతో తను కట్టిన ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి అంకితం చేశారు. దేవాలయ నిర్మాణం చేసిన శ్రీనివాసరావు, శ్రీనాగమణి దంపతులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## చెందుర్తి పొట్టి మెట్లపై పశువుల వధ

### పట్టించుకోని గో సంరక్షణ శాఖఅధికారులు



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలం చందుర్తి గ్రామ శివారు 216 జాతీయ రహదారిని అనుకుని ఉన్నపొట్టి మెట్టపై పలువురు పశుమాంసం వ్యాపారులు నిరంతరం గోవోధ నిర్వహిస్తుంటే నిరోధించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తేలుతున్నారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. గత వైయస్సార్ ప్రభుత్వంలో అఖండ అనుమతులతో విచ్చలవిడిగా సాగిన పశువద ఈనాటికి కొనసాగుతూనే ఉందని అక్కడ జంతు ప్రేమికులు విశ్వహిందూ పరిషత్తు సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు భారతదేశంలో అత్యున్నతమైన న్యాయస్థానం గోవుల వదను నిషేధిస్తే న్యాయస్థానాల ఆదేశాలకు విరుద్ధంగా ఇక్కడ పసుమాంసం వ్యాపారులు పిఠాపురం తుని పాకిరావుపేట మాడుగులు విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పశువుల సంతల నుండి మేలు రకం గోవుల ఉసురు తీస్తున్నారు. దీనిపై పలు మీడియా సంస్థలు పత్రికలు ప్రసరించిన మామూళ్ల మత్తులో తేలుతున్న అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి. చట్టాన్ని పరిరక్షించ వలసిన యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి దీనిపై జంతు ప్రేమికులకు హిందూ సంఘాల సభ్యులకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా గోసం రక్షణశాఖ అధికారులు గొల్లప్రోలు మండలం చందుర్తి పశు పసుమాంసం వ్యాపారుల ఆగడాలకు అడ్డగట్టవేసి హిందువుల ఆరాధ్య దైవమైన గో సంపదను రక్షించి హిందువుల మనోభావాలను న్యాయస్థానాల ఆదేశాలను యంత్రాంగం కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## వంద రోజుల ఎన్డీఏ కూటమి పాలనలో వంద అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు : ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**ఆచంట, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** వంద రోజుల ఎన్డీఏ కూటమి పాలనలో 100 అభివృద్ధి సంక్షేమాలు అందించామని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట మండలం ఆచంట వేమవరం లో ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల వేడుకను పురస్కరించుకుని ప్రజా వేదిక నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా కాలయాపన చేసిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను పెంచారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,437 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు 100కు పైగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకే ప్రజావేదిక ఏర్పాటు చేశామన్నారు ఆచంట వేమవరంలో 25 లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణం చేపడతామన్నారు. ఐదేళ్ల పాలనలో పక్షపాతం రాజకీయ కక్షలతో ఎన్టీఆర్ కాలనీ పీతాని కాలనీలకు అభివృద్ధి నేర్చుకోలేదని అన్నారు అయితే కూటమి ప్రభుత్వం కులాలకు మతాలకు అతీతంగా మౌలిక సదుపాయాలు కల్పన చేపడతామని అన్నారు. గ్రామపంచాయతీలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలకు నిధులను సమకూర్చాలని చెప్పారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాజధాని నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు.

**సామూహిక శ్రీమంతాలు :** ఆచంట వేమవరంలో గర్భిణీ స్త్రీల కు మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. సంపూర్ణ ఆరోగ్య వంతులైన శిశువులకు జన్మనివ్వాలని పితాని సత్యనారాయణ ఆకాంక్షించారు. పండ్లు పూలు గాజులు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, ఎంపీటీసీ టిడిపి నాయకులు దొంగ నాగర్జున, బెసే కోట సత్యనారాయణ ఎంపీటీసీ సభ్యులు విశ్వనాథం పద్మ, గుడాల లక్ష్మీ దుర్గ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేత మీరయ్య జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, మండల ఇంచార్జ్ తాసిల్దార్ డి.సంధ్య, ఎంపీడీవో పి.నరసింహ ప్రసాద్. జనసేన బిజెపి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య సంరక్షణపై వైద్యుల సూచనలు



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పారిశుధ్య రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలవైద్యులు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సోమవారం పట్టణంలోని ఉక్కు కళావేదికలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సఫాయి మిత్రులకు మెడికల్ క్యాంప్ డైరెక్టర్ , డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆదేశాల మేరకు జిల్లా ఆరోగ్య సమన్వయకర్త డాక్టర్ బి.సి.కె నాయక్ పర్యవేక్షణలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ ఆళ్ళ హరీష్, కంటి వైద్యులు డాక్టర్ లక్ష్మి ప్రసన్న, జనరల్ మెడిసిన్ డాక్టర్ సంపత్, జనరల్ నిపుణులు డాక్టర్ లోకేష్ చర్మ నిపుణులు డాక్టర్ ధర్మకర్ లు పాల్గొని పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య సంరక్షణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేసి దానిలోని లోపాలకు అనుగుణంగా మందులను అందించారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా దీక్ష చేపట్టిన జనసేన నాయకులు




**యు కొత్తపల్లి సెప్టెంబర్ 23(మనం న్యూస్) :** తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం తన మనసు కలత చెందిందని. ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందేనని. అందులో భాగంగా ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారని ఆయనకు మద్దతుగా పిఠాపురం తిరుమల తిరుపతి దేవస్థానం ఆవరణలో ప్రాయశ్చిత.దీక్షను చేపట్టామని జనసేన పార్టీ సీనియర్ నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు ఆయనకు మద్దతుగా కొంతమంది జనసేన నాయకులు పార్టీ కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు అంతకుముందు పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రేడి శ్రీనివాసరావు ఈ దీక్షను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాళ్ళ రాజు , బొజ్జ రాంప్రసాద్, యండ్ర శీను, గోపిశెట్టి నాగు, శ్రీను, చెల్లుబోయిన సతీష్, సూరపు సురేష్,మేడిశెట్టి నాగమణి, కమల, జ్యోతి, నాగేంద్ర జనసేన నాయకులు టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాషువా అవార్డుకు ఎంపికైన కవిశ్రేష్ట డా.బాలచందర్ సాదే



**పెనుమంట్ర, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** కళాగౌతమి తెలుగు సారస్వత పరిషత్ రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఈనెల 28న నవయుగ కవిచక్రవర్తి పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా జయంతి వేడుకలకు ప్రధాన వక్తగా జాషువా అవార్డు గ్రహీతగా యస్‌వికెపి/ పి.వి.జూనియర్ కళాశాల తెలుగు శాఖాధిపతి ఏ జి యమ్ సి చైర్మన్ ప్రముఖ కవి డా. బాలచందర్ సాదే ఎంపికైనట్లు ఆయన విలేకరులకు తెలిపారు. తెలుగు అధ్యాపక వృత్తిలో ముప్పది నాలుగు సంవత్సరాలు అనుభవం కలిగి నాలుగు దశాబ్దాలుగా తెలుగు భాషాభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ వివిధ ప్రక్రియలలో రచనలు చేస్తూ జాతీయ అంతర్జాతీయ సదస్సులలో కవి సమ్మేళనాలలో పాల్గొంటూ పలు అవార్డులు పురస్కారాలు బిరుదులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు పొందిన తనను కళాగౌతమి సాహిత్య సంస్థ ఈ అవార్డుకు ఎంపిక చేసిందని సంస్థ వ్యవస్థాపకులు డా. వేంకట సత్యనారాయణమూర్తి అధ్యక్షులు డా.పివివి సంజీవరావు కార్యదర్శి డా.ఆదిత్య రమాదేవి ఆహ్వానం పంపించినట్లు బాలచందర్ విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గం ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

# మేడపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమం




**ఎలమంచిలి, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** ఎలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఘనవిజయంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు విచ్చేసిన గర్భిణీ స్త్రీలకు సీమంతపు కార్యక్రమాల్ని నిర్వహించారు అనంతరం ఆ మండల పార్టీ ప్రెసిడెంట్ మామిడి శెట్టి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన వంద రోజులు పాలన అందించినందుకు ప్రజలందరూ కూడా ఎంతో సంతోషంగా ఉన్నారని గత ఐదేళ్లలో చూసిన దుర్మార్గాలు ఏవి కూడా ప్రజలు మర్చిపోలేదని ఇప్పుడున్న మంచి ప్రభుత్వాన్ని ఎప్పటికీ ఆశీర్వదిస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గంటా ప్రకాష్, బోనం నాని, నరేంద్ర, జనసేన చిన్నబాబు, వర బాబు, ముచ్చర్ల శ్రీను, నాగరాజు, పీతల శ్రీను, బొప్పన హరి కిషోర్, రత్నరాజు, బాబి, వెంకటేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అనర్హులకు పదోన్నతులా..? - ప్రసన్న




**గాంధీనగర్, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** డిపార్ట్మెంటల్ టెస్ట్ పాసై కూడా ప్రమోషన్ లేక చాలా బాధపడుతున్నాం.. అలాంటిది డిపార్ట్మెంటల్ టెస్ట్ పాస్ కాకుండా జీవో 154 ద్వారా వీఆర్వో గ్రేడ్-1 నుండి సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన రెండు సంవత్సరాలు పూర్తయిన డిపార్ట్మెంటల్ టెస్ట్ పాస్ కాని అనర్హులు తక్షణమే వీఆర్వోలుగా తిరిగి రివర్స్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఏపీ డైరెక్టు రిక్రూట్మెంట్ విఆర్వోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పి.ప్రసన్న కుమార్ తెలిపారు. గాంధీనగర్లోని ప్రెస్ క్లబ్లో ఏపీ డైరెక్టు రిక్రూట్మెంట్ వీఆర్వో అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీలు, పీజీలు కష్టపడి చదివిన మేము డిపార్ట్మెంటల్ టెస్ట్ పాసై కూడా ప్రమోషన్ లేక చాలా బాధపడుతున్నాం, అలాంటిది డిపార్ట్మెంటల్ టెస్ట్ పాస్ కాకుండా పదోన్నతులు పొందారన్నారు. ప్రస్తుత జీవో 154 ప్రకారం సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొంది డిపార్ట్మెంట్లుసర్వే టెస్టులు పాస్ కానీ అనార్హులు లైన వారిని వెంటనే తిరిగి వీఆర్వోలుగా తక్షణమే రివర్స్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్వో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.కే.వి. మురళి, రాజు, ట్రెజరర్ ఎం రాజ మోహన్ రావు, బి.కోటేశ్వరరావు, సి.నాగేంద్ర, కోఆర్డినేటర్ బి బాలాజీ, వైస్ ప్రెసిడెంట్ అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ వసతిగృహాన్ని ప్రారంభించిన జ్యోతుల

**సాంఘిక సంక్షేమ శాఖ బాలుర తాత్కాలిక వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక అగ్నిమాపక కేంద్రం ఎదురుగా ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం శిధిలావస్థకు చేరడంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మండల పరిషత్ నిధులు 10 లక్షలు వెచ్చించి కోనేటి వీధిలోగల ఎస్.వి.ఎస్.అప్పలరాజు ఇంటి ఎదురుగా ఉన్న పాత మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, వంట గది, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు స్టోర్ రూం వసతులతో ఏర్పాటుచేసిన వసతి గృహాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులందరికీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సమకూర్చిన ప్లాస్టిక్ చాపలు ఎమ్మెల్యే నెహ్రూ అందించారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, కొత్త కొండబాబు, బచ్చుల సుధీర్ గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్నబి. సి.హా స్టల్ భవ నం కూలిపోయే పరిస్థితుల్లో ఉండడంతో మండల పరిషత్ నిధులు 10 లక్షల రూపాయలతో తాత్కాలికంగా వీరికి వసతి కల్పించడం జరుగుతుందని తొందర్లోనే హాస్టల్ నిర్మించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటామని హాస్టల్ విద్యార్థులకు చెప్పగానే ఇన్వె ర్ట ర్ బాహుకరిస్తున్న కొత్త కొండబాబు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, వేములకొండ జోగారావు, సత్తి సదాశివరెడ్డి, వై బోగుల కొండబాబు యాదవ్ నాండ్ల చిరంజీవి, సందక శంకర్, నేదురి గణేష్, మూరుకుర్తి రాజు, పెద్దాపురం ఎ.ఎస్.డబ్ల్యూ, వాణి, వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రభాకర్ మరియు రోజా పాల్గొన్నారు.

# వంద రోజుల్లో అందరికీ సంక్షేమం

## - జనసేన మండల అధ్యక్షులు గణేశుల సత్యనారాయణ





**వేలేరుపాడు సెప్టెంబర్ 23, (మనం న్యూస్) :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు అని వేలేరుపాడు జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ అన్నారు. తటుకురు పంచాయితీలో స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు, ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు, పెంచిన ఫించన్ పంపిణీ, అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు మరియు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసింది అన్నారు. వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యండి నకిమ్, విఆర్వో సంగీతరావు, మహిళా పోలీస్ ఉకే సుబ్బలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# జె కొత్తూరులో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల్లో భాగంగా జగ్గంపేట మండలం జి కొత్తూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల భాగంగా మొక్కలు నాటడం తో పాటు వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారని ఎక్కడ చెవి, చర్మవ్యాధులు, గుండెకు సంబంధించిన పరీక్షలు నిష్టాతుల పర్యవేక్షణలో జరుగుతుందని అదేవిధంగా ఈనెల 24, 25, 26 తేదీల్లో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో దేశ విదేశాల నుండి క్యాన్సర్స్ స్పెషలిస్టులు వస్తున్నారని కాబట్టి ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నివారించాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ క్యాన్సర్ సంబంధించిన పరీక్షలకు వెళ్లే వారికి ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, చల్లా రామ్మూర్తి, చింతల కన్నారావు, కేశిరెడ్డి శ్రీను, బద్ది సురేష్, సైనం శ్రీను, అడపా మైనర్, సర్పంచ్, ఎంపీటీసీ, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ భాగ్యలక్ష్మి,డాక్టర్ మాధురి, డాక్టర్ చిన్న, డాక్టర్ అనుదీప్, డాక్టర్ అరోల్, డాక్టర్ రామ్ కుమార్, ఉపాధి, ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఆలయ ట్రస్ట్ బోర్డుల్లో రాజకీయేతరులు ఉండాలి





**రావులపాలెం, సెప్టెంబర్ 23, మనం ప్రతినిధి :** తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్న వార్త యావత్ హిందూ సమాజాన్ని కలవరపెడు తోందని, ఈ నేపథ్యంలో హిందూ దేవస్థాన వ్యవస్థలో సమూల మార్పులు చేయవలసిన సమయం ఆసన్నమైందని ప్రగతి భారతం ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు తమనంపూడి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ యావత్ ప్రపంచం కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల వేంకటేశ్వరుని ఆలయంలో పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగిస్తున్నారన్న వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయాన్ని వెల్లడించడంతో ఈ అపచారం బయటకు వచ్చిందన్నారు. సమగ్ర దర్యాప్తు చేపట్టి దీనికి బాధ్యులైన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు చొరవ తీసుకుని రాష్ట్రస్థాయిలో ఒక ధార్మిక మండలి ఏర్పాటు చేసి దేవస్థానాలను ఆ మండలి పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. దేవస్థానాల్లో నియామకాలు, పరిపాలన, ప్రతి అంశంలోనూ తుది నిర్ణయాధికారం ధార్మిక మండలికే ఉండే విధంగా

- రాష్ట్రస్థాయిలో ధార్మిక మండలి ఏర్పాటు చేయాలి
- హిందూ ఆలయ వ్యవస్థలో సమూల మార్పులు చేయాలి
- ప్రగతి భారతం ట్రస్ట్ చైర్మన్ తమనంపూడి రామకృష్ణారెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ నిబంధనలు సవరించి హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు. రాజకీయ ప్రమేయం లేని వ్యక్తులను ట్రస్ట్ బోర్డుల్లో నియమించేలా చర్యలు తీసుకోవాలని, దేవాలయ వ్యవస్థలో పనిచేసే అధికారులు, సిబ్బంది నూరుశాతం హిందువులై ఉండాలని సూచించారు. నాస్తికులు, రిజర్వేషన్ల కోసం తమ మతాన్ని దాచి పెట్టి సర్టిఫికేట్లలో హిందువులుగా ప్రకటించుకునే వారికి దేవాలయ వ్యవస్థలో ప్రవేశం లేకుండా సమర్థవంతమైన చర్యలు చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు లేఖ రాసామని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్ట్ ట్రెజరర్ పడాల తాతారెడ్డి, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి చిర్ల రామారెడ్డి, మంచిగంటి కృష్ణ, గిద్దా వెంకటేశ్వరరావు, కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు వంద రోజులు కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు హర్షణీయం






## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆలమూరు, సెప్టెంబర్ 23, మనం ప్రతినిధి :** తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రజా ప్రభుత్వం ప్రజల ఆమోదంతో వంద రోజులు పూర్తి చేసుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సత్యానందరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కూటమి పార్టీల హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే హామీల అమలు దిశగా అడుగులు వేసిందని తెలిపారు. ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పింఛను ఇవ్వడంతో అవ్వాతాతల కలల్లో ఆనందం వ్యక్తం అయిందని అన్నారు. డీఎస్సీపై మొదటి సంతకం చేశారని, అన్నా క్యాంటీన్‌లతో పేదల ఆకలి తీర్చిన కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఉన్న ధాన్యం బకాయిలను విడు దల చేసి రైతు ప్రభుత్వంగా నిలిచిందని సత్యానందరావు అన్నారు. చివరిగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో జరిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమలో పాల్గొన్నారు. గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ప్రతి ఇంటికి అంటించడంతో పాటు తడి చెత్త, పొడి చెత్త వేయడానికి డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెర్ల గోపాలస్వామి, జనసేన ఇన్చార్జ్ సురపరెడ్డి సత్య, మండల బిజెపి ఇన్చార్జ్ నాగిరెడ్డి స్వామి, ఈదల సత్తిబాబు, రామానుజుల శేషయ్య, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, కేతా రాంబాబు, ఈదల నల్లబాబు, కె సునీల్ కుమార్, దండంగి మమత, అనసూరి నాగరత్నం, సలాది జయప్రకాష్, బలుసు శ్రీను, ఎంపీడీవో జాన్ లింకన్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల విశ్వసనీయత పెంపొందించాలి





## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**ఆత్రేయపురం, సెప్టెంబర్ 23, మనం ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా డివిజనల్ స్థాయి పిజిఆర్ఎస్ ను మండల కేంద్రం ఆత్రేయపురంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఐఏఎస్ ఈ కార్యక్రమంలో పాల్గొని డివిజనల్ స్థాయి, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ పట్ల అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొందించే దిశగా పరిష్కార మార్గాలు క్రియాత్మకంగా చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన 94 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. వీటిలో ప్రధానంగా రెవెన్యూ, పౌర సరఫరాలు, త్రాగునీరు, సాగునీటి సమస్యలు, డ్వాక్రా సంఘాలకు సంబంధించిన అర్జీలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవనం తొలగింపు, స్థానిక సంస్థలకు స్టాంపు డ్యూటీ అడ్జస్ట్మెంట్, పెన్షన్లు, ఇళ్లస్థలాలు, హౌసింగ్, సర్వే సంబంధిత సమస్యలు, ఇతరత్రా సమస్యలపై దరఖాస్తులు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన అర్జీలపట్ల సానుకూలంగా స్పందించి నిర్ణీత కాలవ్యవధిలో, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు లోబడి పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ, పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కార మార్గాలు చూపాలని, అర్జీదారునికి చూపే పరిష్కారం నాణ్యతతో కూడిన రీతిలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా ఉండాలన్నారు. అర్జీల పరిష్కారం పట్ల అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో జివివి. సత్యనారాయణ, కొత్తపేట డిఎల్డీఓ, ఎస్టివి.రాజేశ్వర రావు, ఎపిడి జివికె.మల్లికార్జున రావు, ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ టి.రాజేశ్వరరావు, డివిజనల్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి - వైస్ ఎంపీపీ







**కాట్రేనికోన, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మండలాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని వైస్ ఎంపీపీ ఎస్ నాగేశ్వరరావు కోరారు. సోమవారం మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఎంతో ప్రాధాన్యత కలిగినదని ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజలకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు సమస్యలు పునరావృతం కాకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా మెలగాలన్నారు ఎంపీడీవో ఎస్.వెంకటాచలం మాట్లాడుతూ అధికారులందరూ సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా తగిన సమాచారంతో విధిగా హాజరు కావాలని ప్రభుత్వం ద్వారా చేసే కార్యక్రమాలలో భాగస్వామ్యులను చేస్తూ ప్రోటోకాల్ పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆయా శాఖలలో జరిగే కార్యక్రమాలను మీడియాకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు సమస్యలపై స్పందించని అధికారులపై కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు.

శాఖల వారీగా జరిగిన కార్యక్రమాల వివరాలను సమావేశంలో రివ్యూ నిర్వహించారు మండలంలో సుమారు మూడు కోట్ల పైనే నిధులను వెచ్చించి గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాల ఆమోదానికి పంపించడం జరిగినదని మండల ఇంజనీరింగ్ అధికారి ఫకీర్ తెలియజేశారు. పల్లంకుర్రులో పైప్ లైన్ మరమ్మతులు కారణంగా నీటి సరఫరాలో ఇబ్బంది ఏర్పడిందని సమస్యకు గల కారణాలు ప్రజా ప్రతినిధులు దృష్టి కి తీసుకు వెళ్లడం జరిగిందని ఆర్ డబ్ల్యూ ఎస్ జే ఈ సుబ్రహ్మణ్యం తెలిపారు కాట్రేనికోన గేట్ సెంటర్లో నూతన బస్సు షెల్టర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించిన తీర్మానం చేసి పంపిన ఆర్టీసీ అధికారులలో జవాబుదారీతనం లేదని స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ సభలో నిలదీశారు సామాన్యుడు ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించాలని తహసిల్దార్ సునీల్ కుమార్‌కు సర్పంచ్ సుధాకర్ విన్నవించారు సూర్య ఘర్ పథకంలో భాగంగా ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ కలెక్షన్ అందించడం జరుగుతున్నదని, బీసీ, ఓసీలకు రాయితీలపై సోలార్ కనెక్షన్ అందించడం జరుగుతుందని ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రికల్ ఏఈబి నాగేశ్వరరావు తెలియజేశారు అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మండలంలో సమర్థవంతంగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న బి నాగేశ్వరరావు చేసిన సేవలను సమావేశంలో కొనియాడారు మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఇన్వర్టర్ బ్యాటరీలు కొనుగోలుకు సంబంధించి ఖర్చులు కొరకు సభ్యుల ఆమోదంతో తీర్మానం చేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా లిఖిత పూర్వక అనుమతి లేకుండా నిర్మించిన దిమ్మను తొలగించాలని సభ ఏక గ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు సమావేశానికి మత్స్యశాఖ, ఇరిగేషన్, డ్రైన్స్, ఎక్సైజ్, అటవీ శాఖ అధికారులు హాజరు కాలేదు వీరికి నోటీసులు అందజేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

# కొండపల్లిలో ఆర్థో స్కోపీ అత్యాధునిక శస్త్ర చికిత్స విజయవంతం





## డాక్టర్ మామిడి రత్నమోహన రావు వెల్లడి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22, మనం న్యూస్ :** కొండపల్లి డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ లో ఆర్థో స్కోపీ (కీ హోల్) అత్యాధునిక శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ అండ్ ట్రామా సర్జన్ డాక్టర్ మామిడి రత్న మోహన రావు తెలిపారు. హాస్పిటల్ లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్జరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొండపల్లికి చెందిన ఓ యువతి (24) బైక్ పైనుంచి కింద పడడంతో మోకాలిలో లెగ్ మెంట్స్ (ఎముకకు ఎముకకు కనెక్షన్) కట్ అయిందన్నారు. మోకాలి పక్కన కండరాలు తీసి లెగ్ మెంట్స్ కట్ అయిన చోట అమర్చినట్లు చెప్పారు. మోకాలికి కోత లేకుండా చిన్న చిన్న రంధ్రాలు ఏర్పాటు చేసి ఈ సర్జరీని విజయవం తంగా పూర్తి చేసినట్లు వివరించారు. దీంతో నెలన్నర రోజుల్లోనే పూర్తి స్థాయిలో కోలుకోవచ్చన్నారు. శస్త్ర చికిత్స చేసిన రెండో రోజే పేషెంట్ ను నడిపించినట్లు వివరించారు. ఆర్థోస్కోపీ శస్త్ర చికిత్స ద్వారా లెగ్ మెంట్స్, మెనీ స్కస్ గాయాలను సరి చేసుకోవచ్చన్నారు. ఈ ప్రాంత ప్రజలకు చేరువ అయిన కార్పొరేట్ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి అత్యాధునిక శస్త్ర చికిత్స ఈ ప్రాంతంలో నిర్వహించడం ఇదే ప్రథమం కావడం విశేషం.

# కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షా మెడికల్ క్యాంపు

- కార్మికుల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత - ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, సెప్టెంబర్ 23 మనం ప్రతినిధి :** కార్మికుల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సురక్షా మెడికల్ క్యాంపులో స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కార్మికులందరికీ ఆరోగ్య పరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, తద్వారా వారికి అవసరమైన చికిత్స చేయడం జరుగుతుందన్నారు. కొత్తపేట నియోజకవర్గం పరిధిలో 481 మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని వారి ఆరోగ్యం కోసం ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇన్స్యూరెన్స్ చేయించుకోవడం ద్వారా కార్మికులకు మంచి జరుగుతుందని దీనిని అందరూ వినియోగించుకోవాలని సత్యానందరావు సూచించారు. అనంతరం కార్మికులకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, కంఠంశెట్టి చంటి, పల్లికొండ సుధీర్, పాలూరి జయప్రకాశ్, చోడపనిడి ఉమా, ఆదింకి చంటిబాబు, బూసి వెంకటరమణ, కముజు శ్రీను, ముద్రగడ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గెద్దన పల్లి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం




**కాట్రేనికోన, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గెద్దన పల్లి పంచాయతీ పరిధిలో ని పోర పేట, బక్కి వారి పేట పరిధిలో ప్రతి ఇంటికి పంచాయతీ కార్యదర్శి ఎంటివి.వర్మ సర్పంచ్ సీతా రామ కృష్ణం రాజు, సచివాలయం సిబ్బంది తొ కలిసి మహిళలను కలిసి పారిసుద్యం పట్ల అవగాహన కల్పించారు. చెత్తను బయట పడ వేయకుండా చెత్త బుట్టలు వాడాలని, తెలియజేసారు. నీరు నిల్వ ఉండకుండా తగిన జాగర్తలు తీసుకోవాలని, వ్యాధులు వ్యాపించకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలి ప్రతి ఇంటికి తిరిగి తెలియజేసారు. అంతేకాకుండా స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బ్లీచింగ్ చెల్లించడం జరిగింది. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఇంటికి స్టికర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్వి.చలం, ఫకీర్ సచివాలయం సిబ్బంది. ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం



**కె.గంగవరం, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** మండల కేంద్రమైన కె గంగవరం గ్రామంలో రైల్వే కాలనీ లోని సిద్ధి వినాయకుని ఆలయం వద్ద సోమవారం అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కె గంగవరం గ్రామంలో రైల్వే కాలనీ లోని వినాయకుని ఆలయం వద్ద తొమ్మిది రోజులు గణపతి నవరాత్రి ముగించుకుని గణనాధుని నిమజ్జనం అనంతరం ఈ సోమవారం అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినారు ఈ అన్నదానం కార్యక్రమానికి.శ్రీ సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్ ఓనర్ సలాది వెంకన్న, తాసిల్దార్ బి సూర్యరావు మరియు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# వి.వి.యస్ స్కూల్ విద్యార్థులు బారీ విరాళ సేకరణ



**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** వరద బాధితుల సహాయార్థం వి. వి.యస్ విద్యార్థులు సేకరించిన 1,00,000/- లను డి.డి ల రూపం లో కాకినాడ పార్లమెంట్ సభ్యులైన తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారికి మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు యస్.వి.యస్.ఎన్ వర్మ గారికి ఈరోజు అందచేయటం జరిగింది. ఈ విరాళాల సేకరణలో విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు స్కూల్ తరపున ధన్యవాదాలు తెలియచేయడం జరిగినది.

# ఎంపీడీవో కార్యాలయానికి తాళాలు వేసిన ఎంపిపి

**12 మంది నిర్బంధమైన ఉద్యోగులు భయాందోళనలకు గురయ్యారు**







**పోలవరం, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సోమవారం ఎంపీపీ తాళాలు వేసి వెళ్లిపోవడంతో కార్యాలయంలో నిర్బంధమైన ఉద్యోగులు భయాందోళనలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేటి వరకు విధులు నిర్వహించిన ఎంపీడీవో జి శ్రీను బదిలీపై మధ్యాహ్నం 12 గంటలు 40 నిమిషాలకు రిలీవ్ అయి వేరే ప్రాంతానికి తరలి వెళ్లగా సిబ్బంది ఒంటి గంటన్నర వరకు తమ విధులు నిర్వర్తించి కొంతమంది భోజన విరామానికి బయటకు వెళ్లారు మూడు గంటలకు కార్యాలయానికి వచ్చిన ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి కార్యాలయంలో సూపరిండెంట్ ఇతర సిబ్బంది లేకపోవడం చూసి ఆగ్రహానికి గురై అక్కడే ఉన్న కొంతమంది సిబ్బందిని కార్యాలయం బయటకి వెళ్ళగొట్టి కార్యాలయానికి తాళాలు వేసి అక్కడ నుండి వెళ్లిపోయారు. అనంతరం వచ్చిన సూపరిండెంట్ సీనియర్ అసిస్టెంట్ ఇతర సిబ్బంది తాళాలు వేసి ఉండడం చూసి జరిగిన విషయం తెలుసుకుని ఎంపీపీని ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నించగా ఎంపీపీ ఫోన్ తీయలేదు. ఈ విషయంపై సూపరింటెండెంట్ చెరుకూరి.

శ్రీనివాస్, వివరణ ఇస్తూ మంగళవారం పోలవరం మండలం ఎల్ అండ్ డి పేటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వాహణ కోసం తగు సన్నాహాలు చేస్తున్నామని మధ్యాహ్నం రెండు గంటల వరకు విధులు నిర్వర్తించి భోజనం విరామం కోసం బయటికి వెళ్లి రాగా కార్యాలయంలో 12 మంది సిబ్బందిని నిర్బంధం చేసి తాళాలు వేసి ఉండడం చూసి జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తాళాల కోసం ఎంపీపీ వద్దకు సిబ్బందిని పంపడం జరిగిందని తాళాలు ఇవ్వని పక్షంలో అధికారుల సూచనలు మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కార్యాలయంలో సిబ్బందితో పాటు ఒక మహిళ సీనియర్ అసిస్టెంట్ దివ్యాంగుడైన ఒక కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నారు. సిబ్బంది లేకపోతే ఫోన్ చేసి వివరణ కోరాలని లేదా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని కార్యాలయంలో సిబ్బంది ఉండగా తాళాలు వేయడం ఏమిటని సోషల్ మీడియాలో సమాచారం తెలుసుకున్న పలువురు విమర్శిస్తున్నారు.

# జనహితమే లక్ష్యంగా జనసేన కూటమి 100 రోజుల ప్రజాపాలన





విజయవాడ, **సెప్టెంబర్ 23 మనం ప్రతినిధి :**

1. పౌరసరఫరాల వ్యవస్థ ప్రక్షాళన పేదలకు పంచే %ఆఈఐ% బియ్యం నాణ్యతని మంత్రి నాదెండ్ల మనోహర్ గోడౌన్లకు స్వయంగా వెళ్లి తనిఖీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండు నెలల్లో రూ.155 కోట్ల విలువైన 53 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశారు. ఒక్క కాకినాడలోని 43 వేల మెట్రిక్ టన్నుల %ఆఈఐ% రైస్‌ని స్వాధీనం చేసుకున్నారు.

2. **ధరలపై నియంత్రణ ...** నెల వ్యవధిలో బియ్యం, కందిపప్పు ధరలు రెండుసార్లు తగ్గింపు రైస్ మిల్లర్లు, సరఫరాదారులతో మంత్రి సమావేశం నిర్వహించి, నిత్యవసర ధరల పెరుగుదలపై నియంత్రణ చేపట్టారు.. జులై నెల 11వ తారీకు నుంచి కందిపప్పు బియ్యం తక్కువ ధరకు అందించారని లక్ష్యముతో 284 ప్రత్యేక కౌంటర్ల ద్వారా అన్ని రైతు బజార్లలో నిర్ణయించిన రేటుకి సరుకుల విక్రయం కందిపప్పు రూ.160 (18) బియ్యం (స్టీమ్డ్)రూ–.49(55:85) బియ్యం రూ.48 (52:40) అదేవిధంగా ఆగస్టులో నెల రూ.150 రూ కందిపప్పు అందించాలని జాయింట్ కలెక్టర్లును అదేశించడం ద్వారా నెల వ్యవధిలో బియ్యం, కందిపప్పు ధరలు రెండుసార్లు తగ్గింపు. అంతే కాకుండా ధరలు నియంత్రణకు ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించారు.

3. **ఏపీలో ధరల స్థిరీకరణ కోసం మంత్రి నాదెండ్ల రిక్వెస్ట్ :** ఏపీలో ధరల స్థిరీకరణ కోసం నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి జోషిని కోరారు. అదే విధంగా ఏపీకి కందిపప్పు కేటాయించాలని, ధరల స్థిరీకరణ కోసం రూ.532 కోట్లు కేటాయించాలని కోరారు. మరోవైపు రూ.1187 కోట్ల పెండింగ్ నిధులు విడుదల చేయాల్సి ఉందని విన్నవించారు. 11 గోడౌన్ల నిర్మాణానికి అనుమతివ్వాలని కేంద్రమంత్రిని కోరారు నాదెండ్ల. దేశవ్యాప్తంగా కందిపప్పు కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో కేవలం రూ.150 రూపాయలకే కేజీ కందిపప్పు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఏపీలోని 60 లక్షల దీపం కనెక్షన్లను పీఎంయువై పథకం కిందకు వచ్చే విధంగా మార్పిడి చేయాలని కేంద్రమంత్రి హర్దీప్ సింగపూర్ పూరిని మంత్రి నాదెండ్ల కోరారు.

4). **674 కోట్ల రబీ బకాయిల విడుదల** : 48 గంటల్లో ధాన్యము సొమ్ము జమ. రాబోయే ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలు డబ్బులు జమ. 5,374 మంది ధాన్యం రైతులకు రూ. 674.43 కోట్ల చెల్లింపు ప్రక్రియను గ్రామ సభలో మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను అక్టోబర్ 1 నుంచి ప్రారంభించినట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సుమారు 37 కిలోల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.... రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. 10 జిల్లాల జాయింట్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు.

4. **ప్రతి ఒక్కరికి వంద రోజులు ఉపాధి :** పంచాయితీ వ్యవస్థను బలోపేతం చేయడమే గ్రామ సభల ముఖ్యఉద్దేశ్యం. అందులో బాగంగా జిల్లాలలో 300 ఎకరాల్లో హార్టికల్చర్ లను సాగు చేసే లక్ష్యంగా ప్రతి ఒక్క వ్యవసాయ కార్మికుడికి వంద రోజుల పని, ప్రతి ఒక్క కూలికి కనీసం రోజుకు రూ.300 వేతనం

5. **ఎమ్మార్పీల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల తయారీదారులు, డీలర్లతో సమావేశం నిర్వహించి .. కొలతలు, ధరల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఈ అంశాలపై ఇప్పటి వరకు 252 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.

6. **కొత్తగా 2774 రేషన్ దుకాణాల ఏర్పాటు :** మంత్రి వర్గ ఆమోదంతో రేషన్ దుకాణాల క్రమబద్దీకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కొత్తగా 2774 రేషన్ షాపులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఒక్కో దుకాణానికి రూ.41500 చొప్పున రూ.1151 కోట్ల బడ్జెట్ కెటాయించిన్నట్లు స్పష్టం చేశారు. కొత్త షాపులు అందుబాటులోకి రావడంతో లబ్దిదారులు సరుకుల కోసం షాపుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా రేషన్ దుకాణాల్లో ఇంకా జొన్నలు, రాగులు, సజ్జలు అందుబాటులోకి తెస్తామన్నారు

7. **తెనాలి నియోజకవర్గంలో 10 వేల మొక్కల ప్లాంటేషన్ :** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా తెనాలి మండలంలోని 18 గ్రామల్లో 10 వేల మొక్కలు నాట్టే కార్యక్రమం చేపట్టారు.

8. **మంత్రి మనోహర్ ముందు చూపుతో తెనాలికి తప్పిన వరద ముప్పు :** విజయవాడకు ఆకస్మిక వరదలను పసిగట్టి వరద ఉధృతంగా ఉన్న 4 రోజులు తెనాలి నియోజకవర్గంలోనే ఉండి నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వరద తగ్గిన వెంటనే యుద్ధప్రాతిపదికన రాష్ట్ర నలుమూలల నుంచి సరుకులు తెప్పించి, బుడమేరు వరద బాధితులకు అందిస్తూ రాష్ట్ర ప్రజలకు భరోసానిచ్చారు.

9. **బుడమేరు వరద ప్రజలకు మంత్రి మనోహర్ బాసట :**

పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో దాదాపు 2 లక్షల మందికి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. వివిధ జిల్లాల నుంచి 400 లారీలలో సరుకులు తీసుకువచ్చి, దాదాపు 1200 రేషన్ పంపిణీ వాహనాల ద్వారా యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుని పంపిణీ పూర్తి చేశారు. తొలి రోజు 70 వేల మందికి ఉచిత సరుకులను అందజేశారు. అంతే కాకుండా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధ్వర్యంలో వంట గ్యాస్ సరఫరా భాదితుల కోసం వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి పాడయిన దాదాపు 6,500 గ్యాస్ స్టవులకు మరమ్మతులు చేయించి బాసటగా నిలిచారు. 10. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వర్గ ఉపసంఘం వెల్లడించింది. కల్లు గీత కార్మికులకు 10 శాతం షాపులు కెటాయించిన్నట్లు తెలిపారు. అదే విధంగా టూరిజం ప్రాంతంల్లోనూ మద్యం షాపులు పెట్టే అలోచన చేస్తున్నట్లు తెలిపారు.. ధరలు తగ్గింపు విషయంలో మరో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మద్యం నియంత్రణకు కొన్ని నిధులు కెటాయిస్తామన్నారు.

11. **దీపావళి నుంచి నెరవేర్చనున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అములుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి రోజు సీఎం ప్రారంభిస్తారని మంత్రి నాదెండ్ల ప్రకటించారు.

# వరదల వల్ల నష్టపోయిన కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి



**ముదినేపల్లి, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** కౌలు రైతులను ఈ కేవైసీ, పంటలబీమా అమలపరచాలని రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. రైతులు ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో మాట్లాడుతూ ఎంతో కాలం నుండి శిగరాయపాలెం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ అమృతేశ్వరస్వామి, శ్రీ భావాజీమఠం దేవస్థానాలకు చెందిన భూములు కౌలుకు సాగు చేసుకుని దేవస్థానానికి కౌలు చెల్లించి జీవనం చేస్తున్నాము. పంట భూములు మినహా ఏ విధమైన భూమి లేదన్నారు. మాకు గత తుఫానుకు పంట నష్టం జరిగిందని మరల ఈ తుఫానుకు పంట నష్టం వాటిలిందన్నారు. గతంలో కృష్ణాజిల్లా కలెక్టర్ కౌలు కార్డులకు అర్జీలు పెట్టుకోగా మంజూరు చేశారన్నారు. కౌలు కార్డులు పొందిన మేము రుణాలు పొందామని ప్రస్తుతం నష్టం వాటిల్లడంతో వాటిని తిరిగి చెల్లించే పరిస్థితిలో లేమన్నారు. ఈ ఏడాది కౌలు కార్డులు ఇవ్వని కారణంగా రుణాలు పొందలేని పరిస్థితులలో ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది వస్తున్న తుఫాను, వరదల కారణంగా డ్రైన్లు గుర్రపుడెక్కతో నిండి నీరు పారుదల స్తంభించడంతో పంట పొలాలు ముంపున పడుతున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద డ్రైన్లు పూడిక తీసి సమస్యను సక్కపరచాలని రైతులు వినత పత్రాన్ని తహసిల్దార్ ఎస్ కె సుభానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాకరపు నాగేశ్వరరావు, బురుబోయిన రాధాకృష్ణ, గేలం నరేష్, మీగడ స్వామి, ఎం.శ్రీనివాసరావు, ది సూర్యచంద్రరావు బి సత్యనారాయణ, కే శ్రీను, రైతులు పాల్గొన్నారు.

# బ్రావియా థియేటర్ యుని విడుదల చేసిన సోనీ ఇండియా




**గాంధీనగర్, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** వేరబల్ సినిమా అనుభవం కోసం బ్రావియా థియేటర్ యుని విడుదల చేసినట్లు సోనీ ఇండియా వెల్లడించింది. ఇది మీ గదిలో సౌకర్యవంతమైన సినిమాటిక్ అనుభూతిని అందించడానికి రూపొందించబడిన అత్యాధునిక హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సొల్యూషన్. కొత్త వైర్‌లెస్ నెక్‌బ్యాండ్ స్పీకర్ ఓపెన్ ఎయిర్ అయినప్పటికీ, వ్యక్తిగతంగా వినడం కోసం మీ చెవులను చుట్టుముట్టే లీనమయ్యే ధ్వనిని అందిస్తుంది. బ్రావియా థియేటర్ యు పరిసరాల గురించి చింతించాల్సిన అవసరం లేకుండా అధిక వాల్యూమ్‌లో లీనమయ్యే సినిమా అనుభూతిని థ్రిల్లింగ్ డాల్బీ అట్మోస్ తో అందిస్తుంది. బ్రావియా థియేటర్ యుని అనుకూలమైన బ్రావియాతో కలపడం ద్వారా చలనచిత్రాలను నమ్మశక్యం కాని రీతిలో లీనమయ్యేలా చేయండి. 360 స్పేషియల్ సౌండ్ సోనీ యొక్క అనుకూలమైన బ్రావియా టీవీలతో జత చేసినప్పుడు వాతావరణ శ్రవణ కోసం మీ స్వంత ప్రాదేశిక ధ్వని క్షేత్రాన్ని సృష్టిస్తుంది.

# పేరుకే ప్రభుత్వాఫీసు.. నిత్యం కుర్చీలు ఖాళీయే

**పోలవరం, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** పేరుకే ప్రభుత్వాఫీసు.. ప్రతి నిత్యం కుర్చీలు ఖాళీయే.. మారుమూల మండల కేంద్రం ఎవరూ పట్టించుకోరనుకున్నట్లున్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ వేసేసి స్వంత పనులు చూసుకుంటుంటారు. సాక్షాత్ మండల పరిషత్ అధ్యక్షుడు మధ్యాహ్నం 3 గంటల ఎం.పి.డి.ఒ.కార్యాలయంకు వెల్లితే సిబ్బంది ఎవరు లేరు,నిత్యం సమయపాలన పాటించడం లేదని కోపంతో ఆఫీసుకు తాళం వేసేసారు. పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నెలకొన్న పరిస్థితిపై మండల పరిషత్ అధ్యక్షుడు సుంకర వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ నుండి దిగువ స్థాయి ఉద్యోగి వరకూ ఎవరూ కార్యాలయంలో లేకపోవడానేని ఆయన చూశారు. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎదురు చూసి తాళాలు వేసిన వెంకటరెడ్డి తర్వాత మీడియాతో మాట్లాడారు. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి కూడా అధికారులు ఏ ఒక్కరు రాలేదని ప్రజా సమస్యలు ఎలా తీరుస్తారని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇద్దరిని కార్యాలయంలో వుంచి మిగిలిన వారంతా వెళ్లిపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ విషయాన్ని తాను తీవ్రంగా పరిగణిస్తానని అన్నారు.

# ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో నథింగ్, సిఎంఎఫ్ ఉత్పత్తి శ్రేణిపై 50 శాతం పైగా డిస్కౌంట్లు



**గాంధీనగర్ సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** దేశంలో అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ బ్రాండ్ టెక్ బ్రాండ్, నథింగ్, రాబోయే ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ కోసం నథింగ్, సిఎంఎఫ్ ఉత్పత్తులపై గొప్ప డిస్కౌంట్లను ప్రకటించింది. నథింగ్ ఫోన్ (2ఎ), నథింగ్ ఫోన్ (2ఎ) ప్లస్ వరుసగా అతి తక్కువ ధరలు రూ. 18,999, రూ. 23,999లకు, సిఎంఎఫ్ ఫోన్ 1 అతి తక్కువ ధర రూ.12,999, సిఎంఎఫ్ వాచ్ ప్రో అతి తక్కువ ధర రూ.2,499 కాగా, సిఎంఎఫ్ బడ్స్ ప్రో రూ.2,499, సిఎంఎఫ్ బడ్స్ ప్రో 2 రూ.3,299, సిఎంఎఫ్ నెక్ బ్యాండ్ ప్రో అతి తక్కవ ధర రూ.1,699కు కొనుగోలు చేయవచ్చు. నథింగ్ ఇయర్ అతి తక్కువ ధర రూ. 7,999లకు, కొత్తగా విడుదల చేసిన పవర్ 100 డబ్ల్యూ ఛార్జర్ రూ. 3,499లకు అందుబాటులో ఉంటాయి. ఈ డీల్స్ ఫ్లిప్ కార్ట్ ప్లస్ సభ్యుల కోసం ఈ నెల 26 నుండి, అందరు సభ్యుల కోసం 27వ తేదీ నుండి ప్రారంభమవుతాయి.

# శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా ముచ్చర్ల శ్రీనివాసరావుకు పూర్తి భాద్యతలు



**పాలకొల్లు, సెప్టెంబర్ 23, మనం ప్రతినిధి :** శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నకు తాత్కాలిక కార్యనిర్వాహణాధికారిగా పనిచేయుచున్న ముచ్చర్ల శ్రీనివాసరావును పూర్తి భాద్యతలు స్వీకరించు విధముగా కమిషనర్ దేవాదాయశాఖ విజయవాడ నుంచి సోమవారం ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది.

ఆ ఉత్తర్వులు అనుసరించి సదరు దేవస్థానం పూర్తి భాధ్యతలు శ్రీనివాస రావు స్వీకరించారు.

# గుండా వారి వీధిలో భారీ అన్నసంతర్పణ



**యు కొత్తపల్లి, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** గణపతి నవరాత్రులు పురస్కరించుకుని పలు గ్రామాల్లో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా వాకతిప్ప గ్రామపంచాయతీ లో గణపతి నవరాత్రులు సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు,గ్రామ యువకులు సహాయ,సహకారాలతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతిని ఏర్పాటు చేసినప్పుడు నుండి ప్రతిరోజు వినాయకుడి వద్ద వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అమీనాబాదు, ఉప్పాడ, కొత్తపల్లి,. వాకతిప్ప, మూలపేట, రామన్న పాలెం,కోన పాపేట, సుబ్బంపేట, తదితర గ్రామాల నుంచి భారీ స్థాయిలో హాజరై స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

# అధికారులకు ఆదేశాలు..



- జిల్లాలో చేపడుతున్న ఇరిగేషన్, డ్రైనేజీ పనులను నూటికి నూరు శాతం నాణ్యతతో పూర్తి చేయాలి
- జిల్లాలో త్రాగు, సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- పనులు పూర్తి చేయడంలో అలసత్వం, నిర్లక్ష్యం, రాజీ పడితే శాఖాపరమైన చర్యలు తప్పవు.

– జిల్లా కలెక్టరు చదరవాడ నాగరాణి

**భీమవరం, సెప్టెంబరు 23, మనం బ్యూరో :** సోమవారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపడుతున్న ఇరిగేషన్, డ్రైనేజీ పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇరిగేషన్ కు సంబంధించి 45 పనులకు రూ.4.81 కోట్లు, డ్రైన్లకు సంబంధించి 35 పనులకు రూ.5.92 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వీటితో చేపట్టిన పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టి పరిస్థితి యధాస్థితికి వచ్చినందున క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తూ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పుడి వరకు చేపట్టిన పనులను మండలాలు, ఛానల్ వారీగా సమీక్షించారు. కాలువలు, డ్రైన్లపై ఉన్న షట్టర్లు, స్లూయిజ్ గేట్లు మరమ్మత్తులు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. షట్టర్లకు, గేటులకు గ్రీజు, ఆయిల్స్ తదితర వాటిని పెట్టి, పనితీరును సమీక్షించుకుని పక్కాగా మెయింటెన్స్ చేయాలన్నారు. రైతులకు సాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా కర్ర నాచు, గుర్రపు డెక్క, తూడు ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. కాలువలు, డ్రైన్ల పై ఆక్రమణలను తొలగించాలని, భవిష్యత్తులో కూడా ఆక్రమణలు జరగకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలన్నారు. రైతులకు ఏటువంటి ఇబ్బందులేని విధంగా ఇరిగేషన్, డ్రైన్లు అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు సమృద్ధిగా అందాలన్నారు. సెప్టిక్ లెట్రిన్ వ్యర్థాలను, బాత్రూమ్ వేస్ట్ వాటరును పైపుల ద్వారా కాలంలోకి వదులుతున్నారని ఇటువంటివి పరిశీలన చేసి తొలగించి, గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పరిశీలన చేసి తొలగించాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేసామన్నారు. ఎటువంటి సంఘటనైనా క్షమించవచ్చు గాని కాలువలోకి మల విసర్జన వ్యర్థాలను వదలడం క్షమించరాని నేరమని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జలవనరుల శాఖ ఈఈ యం.దక్షిణామూర్తి, జిల్లా డ్రైనేజీ శాఖ ఈఈ పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా జలవనరులు, డ్రైనేజీల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఐదేళ్లు ప్రజలు సుపరిపాలన చూస్తారు

గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** రానున్న ఐదేళ్లు ప్రజలు సుపరిపాలన చూస్తారని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సోమవారం సాయంత్రం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బాపులపాడు మండల లోని వీరవల్లి, బండారు గూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను వివరించి మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించారు. ప్రజా వేదిక నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల కూటమి పాలనలో ప్రజలు అందుకున్న లబ్ధిపై నేరుగా లబ్ధిదారులతో మాట్లాడేందుకు గాను సీఎం చంద్రబాబు ఇది మంచి ప్రభుత్వం పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సంక్షేమం అభివృద్ధి వేగంగా చేస్తూ వంద రోజుల పాలనలోనే ప్రజల మన్ననలు పొందడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే వృద్ధులు వికలాంగులకు పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని అన్నారు. ఐదు రెట్లు బడ్జెట్ పెంచిన చరిత్ర చంద్రబాబు ఒక్కడికే మాత్రమే ఉందన్నారు. ప్రజలకు సేవ చేయటానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. వీరవల్లి గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామల అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటామని స్పష్టం చేశారు. మల్లవల్లి పారిశ్రామిక వాడ భవిష్యత్ లో అభివృద్ధి చెంది రాష్ట్రానికే తలమానికంగా మారుతుందని చెప్పారు .ఈ కార్యక్రమంలో వీరవల్లి తెలుగు దేశం పార్టీ పార్టీ ప్రసిడెంట్ లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ, జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, సర్పంచ్ అనిత, నీటి పారుదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, గుండపనేని ఉమా ప్రసాద్, బచ్చుల బోస్, వేములపల్లి శ్రీనివాస రావు, పుట్టా సురేష్, లంకా అజయ్, పార్టీ పెద్దలు వేములపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు మేము సైతం..

అంటూ ముందుకు వచ్చిన గొల్లలకోడేరుకు చెందిన వయోవృద్ధురాలు దాట్ల పరిపూర్ణావతి రూ.10 వేలు



- కాళ్ళ మండలం మాలవానితిప్ప జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు రూ.25,825/- లు
- ఆచంట మండలం భీమలాపురం జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయులు రూ.13,500/- లు.
- భీమవరం మండలం చిన్నఅమిరం జడ్పీ స్కూల్ ఉపాధ్యాయులు రూ.10 వేలు విరాళం

**భీమవరం, సెప్టెంబర్ 23,మనం బ్యూరో :** సోమవారం భీమవరం కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరం నందు వీరు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలిసి విజయవాడ వరద బాధితుల సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గొల్లలకోడేరుకు చెందిన వయోవృద్ధురాలు దాట్ల పరిపూర్ణావతి తాను దాచుకున్న నగదులో కొంత మొత్తాన్ని వరద బాధిత సహాయం నిమిత్తం అందజేయటం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ వయసులో కూడా వరద బాధితుల గురించి ఆలోచన చేసి ఇంత దూరం వచ్చి సహాయాన్ని అందజేయాలనే తలంపు రావడం ఆమె ఔదార్యానికి మనమందరం కృతజ్ఞులం అన్నారు. ఇదేవిధంగా ఇప్పటివరకు అత్యధికంగా విరాళాలు ఇచ్చిన వారిలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారని, వీరందరికీ ప్రత్యేక ప్రోత్సాహం అందించిన డీఈఓ నాగమణి ని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులను అందించడమే కాకుండా ఆపద సమయంలో ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేయడంతోపాటు విద్యార్థులను కూడా ప్రోత్సహించడం ముదావహం అన్నారు. చెక్కులను అందించిన సందర్భంలో డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, డీఈవో జి.నాగమణి, ఎస్.ఎస్.ఎ పి.ఓ శ్యామ్ సుందర్, గొల్లలకోడేరు గ్రామం దాట్ల పరిపూర్ణావతి, మాలవాని తిప్ప జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరాజు, చిన్న అమిరం జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయులు సి.హెచ్ ప్రసాదరావు, పచ్చమట్ల సునీత, తదితరులు ఉన్నారు.

# ఉండి ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

అంబేద్కర్ ఆలోచన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి చవ్వాకుల.భరత్ డిమాండ్

**పెనుమంత్ర, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం ఏలూరుపాడులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీలను దారుణంగా చించివేసిన ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, దేశద్రోహం వంటి కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చీకటమిల్లి. మంగరాజు,చవ్వాకుల. వి.ఆర్.భరత్ కుమార్, పొన్నమండ.బాలకృష్ణ, డిమాండ్ చేసారు.రఘురామకృష్ణంరాజు అసెంబ్లీలోకి అడుగుపెట్టడానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఉండి నియోజకవర్గంలో షెడ్యూల్ కులాల వారి ఓట్లతో మీరు గెలిచి షెడ్యూల్ కులాల వారి ఆరాధ్యదైవమైనటువంటి అంబేద్కర్ ఫ్లెక్సీని చించడం రాష్ట్రంలో ఉన్నటువంటి షెడ్యూల్ కులాలు వారిని అవమానించటమేనని . రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరగకుండ ఉండాలంటే రఘురామకృష్ణం రాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సంఘటన పై గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,, ప్రభుత్వముఖ్య కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శి, ఎస్సీ /యస్. టి, ప్రివిలేజ్ కమిటీ, జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ



కమిషన్ చైర్మన్ లకు వినతిపత్రం అందజేయనున్నట్లు దళిత నేతలు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్ చేసిన ఎస్ఐ పవన్ కుమార్



**పోలవరం, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్ఐ. ఎస్. పవన్ కుమార్, తెలిపారు. పోలవరం మండలంలో ఉదయం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ప్రగడపల్లి గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు , పట్టిసీమ గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ , తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం రాంపాలెం గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ని ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకుని ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ. ఎస్. పవన్ కుమార్, తెలిపారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్,ఎం,ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై ప్రత్యేక ఆఫర్లు

**గాంధీనగర్, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** ఎంపిక చేసిన తమ ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ;ఎస్, ఎం, ఎఫ్;సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై ఎన్నడూ చూడని ధరలను సామ్‌సంగ్ ప్రకటించింది. ప్రత్యేక ధర కస్టమర్‌లు గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేసినప్పటి నుండి అందుబాటులో ఉన్న అత్యుత్తమ ధరలకు సొంతం చేసుకోవడానికి అనుమతిస్తుంది. గెలాక్సీ ఎస్;23 ఎఫ్ఈ, గెలాక్సీ ఎస్ 23 గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఈ;అసలు ధర రూ. 54999 కాగా కేవలం రూ.27999 వద్ద అందుబాటులో ఉంటుంది. అదే విధంగా, గెలాక్సీ ఎస్ 23 అసలు ధర రూ.74999 నుండి ఇప్పుడు కేవలం రూ.37999కు అందుబాటులోకి వచ్చింది.

## గూటాలలో పోలీసుల పల్లెనిద్ర



**పోలవరం, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** పోలవరం మండలం గూటాల గ్రామం సచివాలయంలో పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు సీఐ బాల సురేష్ బాబు ఎస్ఐ పవన్ కుమార్ ఆదివారం రాత్రి పరిణతి కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై గ్రామ శాంతిభద్రతల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ సైబర్ నేరాలు తదితర కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గూటాల గ్రామస్తులతో పాటు జనసేన నాయకులు టిడిపి నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 85ని రద్దు చేయాలి-డాక్టర్ యూరోస్




**గాంధీనగర్, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖకు నష్టం చేసేలా ఉన్న జీవో నెంబర్ 85ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యూరోస్ డిమాండ్ చేశారు. సోమవారం ధర్నాచౌక్ వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ జీవో నంబర్ 85 తీసుకువచ్చి పోస్టులను తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కరోనా సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు రోగులకు విశేష సేవలు అందించార ని గుర్తు చేశారు. నిర్దేశిత పరీక్షకు కేవలం 20 రోజుల ముందు ప్రభుత్వం ఇన్సర్వీస్ కోటాను కుదిస్తూ నిర్ణయం తీసుకుని జీవో 85ను జారీ చేసింది. దీంతో మాకు న్యాయ పరమైన మార్గం చూసుకునే అవకాశం లేకుండాపో యింది. జీవో 85 పై తాము జూలై 23న వైద్య శాఖ ప్రధాన కార్యదర్శికి, ఆ తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కు వినతిపత్రాలు అందజేశామన్నారు. అయినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదు దాంతో తాము ఆందోళన బాటపట్టాం అన్నారు. జీవో 85 రద్దు చేసి.. ఇప్పటికే గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వైద్యులకు మరిన్ని పీజీ సీట్లు ఇవ్వడం వల్ల మొత్తం ఆరోగ్య వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 85 వెనక్కి తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నాలో డాక్టర్ వినోద్ కుమార్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి 8,65,616 రూపాయల విరాళం

◆ అందించిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా అందరి అభిమానాన్ని పొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వీరవల్లి వాణి విధ్యానికేతన్ లో ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ కాంట్రిబ్యూషన్ 8,65,000 గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చేతికి అందించారు. అహర్నిశలు శ్రమించి వ్యక్తి చంద్ర బాబు నాయుడు అని ప్రశంసించారు. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ను ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. యార్లగడ్డ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు యాజమాన్యం కలసి వరద బాధితుల కోసం కలక్ట్ చేసినందుకు వారందరికీ పేరపేరునా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, సాయి గౌతమ్ దుట్టా శివాన్నారాయణ, వాణి విద్యా నికేతన్ నందిగ%ళి% రవి కుమార్, విశ్వకవి హైస్కూల్ కె యస్ ఎస్ ముఖర్జీ, కొమ్మినేని రామ కృష్ణ, శ్రీనివాసరావు, గొల్లపూడి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.